# పచ్చని తెలంగాణ కోసమే హరితహారం

- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ • కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా హరితోత్సవం

కోదాడ రూరల్, జూన్ 19 : పోరాడి సాధించుకున్న తెలంగాణను ఆరోగ్యవంతమైన పచ్చని రాష్ట్రంగా రూపుదిద్దుకోవాలనే లక్ష్యంతో సీఎం కేసీఆర్ ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న హరితహారంతో పల్లెలు, పట్టణాలు పచ్చగా కళకళలాడుతున్నాయని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. రాష్ట్ర అవతరణ ఉత్సవాల్లో భాగంగా సోమవారం పట్టణ పరిధి కొమరబండ శివారులో నిర్వహించిన హరితహారం కార్యక్రమంలో ఆయన పాల్గొని మొక్క నాటి మాట్లాడారు. ఈ హరితవనాన్ని తేజ విద్యాలయ యాజమాన్యం ఉస్తేల రమాసోమిరెడ్డి దత్తత తీసుకోవడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఆర్డీఓ కిశక్షర్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి, కౌన్సిలర్లు మదార్, కల్లూరి పద్మజ, మేదర లలిత, కోట మధు, కట్టెబోయిన శ్రీనివాస్‌యాదవ్, అనంత సైదయ్య, మామిడి రామారావు, ఫారెస్ట్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



నడిగూడెం : మొక్క నాటి నీళ్లుపోస్తున్న జిల్లా పరిషత్ స్టాండింగ్ కమిటీ చైర్‌పర్సన్ కవితనాగరాజు

### ఖానాపురంలో...

అనంతగిరి : మండలంలోని ఖానాపురంలో హరితోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ ముఖ్య అతిథిగా హాజరై గ్రామంలోని పల్లె ప్రకృతి వనంలో మొక్కలు నాటారు. అనంతరం నిర్వహించిన గ్రామసభలో మాట్లాడుతూ.. ప్రతి ఇంటి ముందు మొక్క సంరక్షణ బాధ్యతలు తీసుకోవాల్సిన బాధ్యత ఆ ఇంటి వారు తీసుకోవాలన్నారు. హరితహారం కార్యక్రమం ద్వారా ఇప్పటి వరకు 276 కోట్ల మొక్కలు నాటి 7.7 శాతం పచ్చదనాన్ని పెంచినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ చుండూరు వెంకటేశ్వర్లు, మండల ప్రత్యేకాధికారి డాక్టర్ శ్రీనివాస్‌రావు, తాసీల్దార్ సంతోష్ కిరణ్, ఎంపీఈఓ విజయశ్రీ, ఫారెస్ట్ రేంజ్ అధికారి లక్ష్మీపతిరావు, రైతుబంధు సమితి జిల్లా సభ్యుడు ఈదుల కృష్ణయ్య, మండలాధ్యక్షుడు వేనేపల్లి వెంకటేశ్వర్‌రావు, సర్పంచ్ జొన్నలగడ్డ శ్రీనివాస్‌రావు, ఎంపీటీసీ గింజుపల్లి రమేశ్, బీఆర్‌ఎస్ నాయకులు బుర్ర పుల్లారెడ్డి, మధుసూదన్, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



కోదాడ రూరల్ : గుడిబండలో మొక్క నాటుతున్నఎంపీపీ కవితారెడ్డి



మోతె : మొక్కలు నాటుతున్న ఎంపీపీ ఆశ, జడ్పీటీసీ పుల్లారావు

### నడిగూడెంలో..

నడిగూడెం : ప్రకృతి విపత్తులను అరికట్టాలన్నా, మానవాళి మనుగడ సాగించాలన్నా మొక్కలు నాటి సంరక్షించాలని జిల్లా పరిషత్ స్టాండింగ్ కమిటీ చైర్‌పర్సన్ బాణాల కవితానాగరాజు అన్నారు. సోమవారం మండల కేంద్రంతోపాటు పలు గ్రామాల్లో హరిత్సోవంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ముందుచూపుతో ప్రతిష్టాత్మకంగా హరితహారం కార్యక్రమాన్ని చేపట్టినట్లు గుర్తుచేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు గడ్డం నాగలక్ష్మీమల్లేశ్ యాదవ్, హనుమయ్య, ఎంపీటీసీ గోలి సునీతావెంకటేశ్వర్లు, ఎంపీడీఓ ఎర్రయ్య, ఎంపీఓ లింగారెడ్డి అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

### గుడిబండ గ్రామంలో..

కోదాడ రూరల్ : మండల వ్యాప్తంగా సోమవారం హరితోత్సవ కార్యక్రమం జరుపుకొన్నారు. ఈ సందర్భంగా గ్రామాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, యువకులు, యువజన సంఘాల సభ్యులు మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యత స్వీకరిస్తామని ప్రతిజ్ఞ చేశారు. గుడిబండలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీపీ చింతా కవితారెడ్డి పాల్గొని మొక్క నాటారు. అనంతరం గ్రామ మహిళలు నిర్వహించిన మానవహారంలో పాల్గొన్నారు. ఎంపీడీఓ విజయశ్రీ, ఎంపీఓ తుమ్మల నాగేశ్వర్‌రావు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యదర్శులు, అంగన్‌వాడీలు, ఆశ వర్కర్లు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

### రామాపురంలో..

చిలుకూరు : మొక్కలను నాటడంతో పాటు వాటి సంరక్షణను బాధ్యతగా తీసుకోవాలని ఎంపీపీ బండ్ల ప్రశాంతి, జడ్పీటీసీ బొలిశెట్టి శిరీష అన్నారు. సోమవారం మండలంలోని రామాపురంలో హరితోత్సవం కార్యక్రమంలో మొక్కలు నాటి మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించిన హరితహరంలో గ్రామాలు, పట్టణాలు కళకళలాడుతున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ జనపనేని జానకి, ఎంపీడీఓ యాదయ్య, ఎంపీఓ పాండుయాదవ్, సర్పంచ్ మీసాల గంగా, కార్యదర్శులు పాల్గొన్నారు.

### మోతెలో.. .

మోతె : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హరితోత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంపీపీ ఆశ మాట్లాడుతూ హరితహారంలో భాగంగా ప్రతి గ్రామాల్లో మొక్కలు నాటించి హరితవనాలుగా తీర్చిదిద్దిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. అనంతరం మహిళలకు కిట్లు పంపిణీ చేశారు.

కార్యక్రమంలో జడ్పీటీసీ పుల్లారావు, తాసీల్దార్ యాదగిరి, ఎంపీడీఓ వెంకటాచారి, ఎంపీఓ హరిసింగ్, డాక్టర్ నాగరాజు, ఎస్ఐ మహేశ్, ఏఓ అరుణ, సర్పంచ్ అలివేలు పాల్గొన్నారు.



చిలుకూరు : మొక్కలు నాటుతున్న ఎంపీపీ ప్రశాంతి, జడ్పీటీసీ శిరీష

## కృత్రిమ గర్భధారణతోనే మేలైన జాతి దూడలు

- పశుగాణభివృద్ధి సంస్థ అధికారి శ్రీనివాస్‌రెడ్డి

పెద్దవూర, జూన్19 : కృత్రిమ గర్భధారణతోనే మేలైన జాతి దూడలు పుడతాయని జిల్లా పశుగాణభివృద్ధి సంస్థ కార్యనిర్వహణ అధికారి పాశం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం మండలంలోని బసిరెడ్డిపల్లె గ్రామంలో నిర్వహించిన ఎన్ఏఐపీ కార్యక్రమంలో మేలుజాతి దూడలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోపాలమిత్రలు ప్రతి రైతు ఇంటికి వెళ్లి పశువులకు సేవలందిస్తారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పాడి రైతులకు అనేక రకాల ప్రోత్సాహకాలను అందిస్తుందని, వాటిని వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ నరల కొండయ్య, సూపర్ వైజర్ నడ్డి బాలరాజు యాదవ్, గోపాలమిత్ర లు కొప్పెర నాగయ్య, శ్రీనాథ్, సతీశ్, నాగర్జున పాల్గొన్నారు.



తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బుసిరెడ్డిపల్లి గ్రామంలో మేలురకాల దూడలను ప్రదర్శిస్తున్న అధికారులు

## రేషన్ డీలర్‌పై కేసు

గుర్రంపోడు, జూన్ 19: మండలంలోని చేపూర్ డీలర్‌పై రెవెన్యూ అధికారులు సోమవారం కేసు నమోదు చేశారు. కార్డు దారులకు బియ్యం సక్రమంగా అందించడం లేదని వచ్చిన ఫిర్యాదు మేరకు సివిల్ సప్లయ్ గిర్దావర్ ఎండీ హబీబ్ విచారణ చేపట్టారు. సదరు డీలర్ నిర్వహించే రెండు రేషన్ దుకాణాల్లో 117.20 క్వింటాళ్ల బియ్యం తక్కువగా ఉన్నట్లు అధికారులు గుర్తించారు. దాంతో డీలర్ యానక లక్ష్మమ్మపై 6ఏ కింద కేసు నమోదు చేసినట్లు గిర్దావర్ ఎండీ. హబీబ్ తెలిపారు.



మన ఊరు- మన బడిలో భాగంగా నామవరంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

## కార్పొరేట్‌కు దీటుగా సర్కారు బడులు

- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

మోతె, జూన్ 19 : కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు అందుబాటులో ఉన్నాయని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. సోమవారం మండలంలోని నామవరం ఉన్నత పాఠశాల అభివృద్ధికి రూ.33 లక్షలు, ఉర్లుగొండ ఉన్నత పాఠశాలకు రూ.70లక్షలు, ప్రాథమిక పాఠశాలకు రూ.6 లక్షలు, తుమ్మగూడెం 38 లక్షలు, నరసింహాపురం రూ.35లక్షలు, రావికుంట తండా రూ.6లక్షలు, కూడలి రూ.6.80లక్షలు మొత్తం రూ.కోటి 90లక్షలతో ఆయా పాఠశాలల్లో అదనపు గదులు, మౌలిక సదుపాయాల కోసం మన ఊరు–మన బడి మొదటి విడుతలో భాగంగా చేపట్టిన పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గత పాలకుల నిర్లక్ష్యంతోనే ప్రభుత్వ పాఠశాలలు నిర్లక్ష్యానికి గురయ్యాయన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ విద్యా రంగం పటిష్టతకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శీలం సైదులు, ఏలూరు వెంకటేశ్వర్‌రావు, సర్పంచ్‌లు తండా యాదమ్మ, పొనుగోటి నరసింహారావు, అనిత, బూబా, ఎంఈఓ గోపాలరావు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



డబుల్ బెడ్రూం ఇండ్ల పట్టాలు అందిస్తున్న తాసీల్దార్ యాదగిరి, ఎంపీటీసీ పద్మ

## డబుల్ బెడ్రూం ఇండ్ల పట్టాల పంపిణీ

మోతె, జూన్ 19 : అర్హులకు డబుల్ బెడ్రూం ఇండ్ల పట్టాలు పంపిణీ చేసినట్లు తాసీల్దార్ యాదగిరి తెలిపారు. సోమవారం తాసీల్దార్ కార్యాలయంలో డబుల్ బెడ్‌రూం ఇండ్ల పట్టాలు పంపిణీ చేసి మాట్లాడారు. విభలాపురంలో 45 ఇండ్లు, అప్పన్నగూడెంలో 40 ఇండ్లకు సంబంధించి పట్టాలు పంపిణీ చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు చిన్న వీరస్వామి, ఎంపీటీసీ సంత పద్మ, మునగాల సీఐ, ఎస్ఐ మహేశ్ పాల్గొన్నారు.

## భావోజీలకు గౌరవ వేతనం మంజూరు

- ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్

దేవరకొండ, జూన్ 19 : నియోజకవర్గంలోని 45 దేవాలయాల అర్చకులు, భావోజీలకు ధూప, దీప నైవేద్యం పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం గౌరవ వేతనం మంజూరు చేసిందని ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ తెలిపారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. సీఎం కేసీఆర్ ఆలయాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని, కామన్ గుడ్ ఫండ్ నిధులతో నిధులు మంజూరు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## జూలై 4,5న పీవైఎల్ రాష్ట్ర మహాసభలు

కోదాడ రూరల్, జూన్ 19 : జూలై 4, 5 తేదీల్లో ఇల్లందు పట్టణంలో నిర్వహించే పీవైఎల్ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని పీడీఎస్‌యూ నాయకులు ఉదయగిరి పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలోని లాల్‌బంగ్లాలో నిర్వహించిన ముఖ్యనాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో పీడీఎస్‌యూ నాయకులు పాల్గొన్నారు.

## కుటుంబ సంక్షేమ నిధిని వినియోగించుకోవాలి

నడిగూడెం, జూన్ 19 : ఉపాధ్యాయుల సంక్షేమం కోసం టీఎస్ యూటీఎఫ్ ప్రవేశపెట్టిన కుటుంబ సంక్షేమ నిధి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆ సంఘం జిల్లా ఉపాధ్యాక్షుడు శ్రీనివాస్‌రెడ్డి సూచించారు. సోమవారం మండల పరిధిలోని కరివిరాలలో నిర్వహించిన సంఘం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇందులో చేరిన వారు ఎవరైనా ఆకస్మాత్తుగా మృతి చెందింతే వారి కుటుంబానికి ఆర్థిక భరోసాగా నిలుస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో సంఘం మండలాధ్యక్షుడు మోతీలాల్, బాబు, క్రాంతికుమార్, షరీఫ్ పాల్గొన్నారు.